# విజయవాడ నగర పోలీస్ కమీషనర్ వారి కార్యాలయము

**పత్రికా ప్రకటన** **తేదీ : 11.10.2018.**

## ఖాతాదారులను ఏమార్చి ఏటిఎం కేంద్రాల వద్ద మోసానికి పాల్పడిన నిందితుడు గుర్తింపు - ఆచూకీ తెలుపగలరు

దీ.08.10.2018న భవానీపురం మరియు ఇబ్రహీంపట్నం ఏటిఎం కేంద్రాల వద్ద అయ్యప్ప స్వామి వేషధారణలో ఏటిఎం కేంద్రాల వద్ద కాపుకాసి ఇద్దరు వ్యక్తుల ఏటిఎం కార్డులను ఉపయోగించి ఏటిఎం కార్డు పిన్ నంబర్లు మార్పు చేస్తానని చెప్పి, ఖాతాదారులను ఏమార్చి వారి ఏటిఎం కార్డులను ద్వారా డబ్బు డ్రా ఉడాయించిన ఘరానా మోసగాడిని సీసీ కెమేరాల ద్వారా గుర్తించడం జరిగింది. కావున పోలీసు వారు గుర్తించిన రూపురేఖలు కలిగిన వ్యక్తి ఎవరికైనా తారసపడిన వెంటనే డయల్-100, సీసీఎస్ ఏసిపి ఫోన్ నెం. 9440627040, భవానీపురం ఇన్‌స్పెక్టర్ 9440796489, ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ఫోన్ నెం.9440627084 లకు సమాచారం అందించి సహకరించగలరని కోరుతున్నాము.

జరిగిన రెండు మోసాలకు సంబంధించి బాధితులు ఇచ్చిన ఫిర్యాదులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేపట్టడం జరిగింది. భవానీపురం హెచ్‌బి కాలనీకి చెందిన ఒక మహిళ దీ.8.10.18న మధ్యాహ్నం సుమారు 12.30 గంటల సమయంలో స్వాతి సెంటర్ వద్ద ఎస్‌బిఐ బ్యాంక్ వద్ద ఉన్న ఏటిఎం కేంద్రానికి తనకు క్రొత్తగా మంజూరైన ఏటిఎం కార్డు పిన్ నంబరు జనరేట్ చేసుకోవాడనికి వెళ్ళింది. అక్కడ అయ్యప్ప స్వామి మాల వేషదారణలో కాపు కాసిన వ్యక్తి ఈమెతో మాటలు కలిపి ఏటిఎం పిన్ నంబరును మారుస్తానని ఆమెను నమ్మించాడు. అక్కడ పలు మార్లు బాధితురాలి ఏటిఎం కార్డును మరియు తన ఏటిఎం కార్డును ఏటిఎం యంత్రంలో పెట్టినట్లు నటించి సంబంధిత ఏటిఎం సరిగా పని చేయడంలేదని మరో చేట ప్రయత్నిద్దామని చెప్పి ముందుగా అనుకున్న పథకం ప్రకారం ఆమెను బ్యాంక్ సెంటర్ పెట్రోల్ బంక్ వద్దకు ఎస్‌బిఐ ఏటిఎం కేంద్రానికి తీసుకుని వెళ్ళాడు. అక్కడ పిన్ నంబరు త్వరగా జనరేట్ అవ్వాలంటే ఫోన్ స్విచ్ఆఫ్ చేయాలని ఆమెను నమ్మించి ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ చేయించాడు. అనంతరం బాధితురాలి ఏటిఎం కార్డును మరియు నిందితుడికి ఏటిఎం కార్డును పలు మార్లు ఏటిఎం యంత్రంలో పెట్టి బాధితురాలిని ఆయోమయంలో పడేసి రెండు ధఫాలుగు బాధితురాలి ఖాతా నుండి రూ.40 వేలను డ్రా చేయడం జరిగింది. ఐతే నిందితుడు డబ్బు డ్రా చేసిన సమయంలో అతని కార్డు ద్వారా డ్రా చేసుకున్నట్లు బాధితురాలు భ్రమపడిది. అనంతరం అక్కడి నుండి బాధితురాలు బయటకు వచ్చి కొంత సమయం తరువాత తన ఫోన్ ఆన్ చేయడంతో డబ్బు విత్‌డ్రా అయినట్లు మెసేజ్ వచ్చింది. ఆయోమయంలో పడిన బాధితురాలు మరొక ప్రాతంలో ఉన్న ఏటిఎం కేంద్రానికి వెళ్ళి అక్కడ డబ్బు డ్రా చేదామని ప్రయత్నించగా అప్పటికే తన ఖాతాలో రూ.40 వేల నగదు డ్రా అయినట్లు తెలుసుకుంది. తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితురాలు భవానీపురం పోలీస్‌స్టేషన్‌లో జరిగిన సంఘటనపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయడం జరిగింది.

ఇదే తరహాలో పైన పేర్కొన్న నిందితుడు అదే రోజు ఉదయం 11 గంటలకు ఇబ్రహీంట్నం పోలీస్‌స్టేషన్ పరిధి రింగ్ సెంటర్ వద్ద ఉన్న ఎస్‌బిఐ ఏటిఎం కేంద్రంలో ఒక వ్యక్తిని ఏటిఎం పిన్‌నంబరు జనరేట్ చేస్తానని నమ్మించి పైన పేర్కొన్న విధంగా మోసగించి అతని ఏటిఎం కార్డు ద్వారా రెండు విడతలుగా రూ.40 వేలను తస్కరించడం జరిగింది. జరిగిన రెండు కేసులో నిందితుడు ఒక్కడే. నేరం చేసిన అనంతరం నిందితుడు నీలంరంగు సుజికీ జిక్సర్ ఎస్‌ఎఫ్ మోటారు బైక్‌పై పారిపోయాడు. కావున పోలీసు వారు గుర్తించిన రూపురేఖలు కలిగిన వ్యక్తి ఎవరికైనా తారసపడిన వెంటనే డయల్-100, సీసీఎస్ ఏసిపి ఫోన్ నెం. 9440627040 భవానీపురం ఇన్‌స్పెక్టర్ 9440796489 మరియు ఇబ్రహీంపట్నం ఇన్‌స్పెక్టర్ ఫోన్ నెం.9440627084 లకు సమాచారం అందించి సహకరించగలరని కోరుతున్నాము.

**గమనిక :**

ఏటిఎం కేంద్రాల వద్ద కాపు కాసి ఈ తరహా నేరాలకు పాల్పడే వారి వలలో పడి మోసపోవద్దని, పరిచయం లేని వ్యక్తులపట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రజలకు తెలియజేస్తున్నాము. మీ స్నేహితులు, బంధువులు మరియు తెలిసిన వ్యక్తులకు ఇటువంటి మోసాల గురించి తెలియజేసి అవగాహన కలిగించాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఏటిఎం లావాదేవీలపై అవగాహన లేని వారు మీకు బాగా తెలిసిన వ్యక్తులను సంప్రదించి వారి సహాయం తీసుకుంటే శ్రేయస్కరం. ఏటిఎం కేంద్రాల వద్ద పైన పేర్కొన్న తరహా ఎవరైనా వ్యక్తులు తారసపడితే వెంటనే డయల్-100కు సమాచారం అందించి పోలీసు వారికి సహకరించాలని కోరుతున్నాము.

--xx--